News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :33 | ఖమ్మం | మంగళవారం,మార్చి 19, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామా

**తెలంగాణను వదిలి వెళ్తున్నందుకు బాధగా ఉంది... మిమ్మల్ని ఎప్పటికీ మరువను: తమిళిసై**

**ఎప్పటికీ తెలంగాణ వారికి సోదరినే అని వ్యాఖ్య**
**తాను ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని వెల్లడి**
**తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన తమిళిసై**



సీకే న్యూస్ హైదరాబాద్ :'నేను ఎప్పటికీ మీ సోదరినే... తెలంగాణను వదిలి వెళుతున్నందుకు చాలా బాధగా ఉంది... ఈ ప్రాంత ప్రజలను ఎన్నటికీ మరువ'నని తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన అంశంపై ఆమె తాజాగా స్పందించారు. తాను ప్రజాసేవ కోసం తిరిగి వెళుతున్నానన్నారు. తనపై చూపిన ప్రేమాభిమానాలకు తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ రోజు మధ్యాహ్నం ఆమె శంషాబాద్ విమానాశ్రయం నుంచి చెన్నైకి బయలుదేరారు.లోక్ సభ ఎన్నికలలో ఆమె బీజేపీ తరఫున తమిళనాడులో బరిలోకి దిగనున్నారని తెలుస్తోంది. గవర్నర్ పదవి చేపట్టకముందు ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు. 2019 సెప్టెంబర్ నుంచి తెలంగాణ గవర్నర్‌గా ఉన్నారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆమె ఈ రెండింటికి రాజీనామా చేశారు.

# లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

**కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికకూ..**
**ఈసీ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ చర్యలు**
**పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల విస్తృత తనిఖీలు**
**అసెంబ్లీ ఎన్నికల తర్వాత 8.54 లక్షల ఓట్లు తొలగించాం**
**రాష్ట్రంలో ప్రస్తుతం 3.30 కోట్ల మంది ఓటర్లు**
**సీఈవో వికాసరాజ్ వెల్లడి**

| | |
|---|---|
| మొత్తం ఓటర్లు | 3,30,00,088 |
| మహిళలు | 1,65,87,134 |
| పురుషులు | 1,64,10,227 |
| థర్డ్‌జెండర్ | 2,727 |




సీకే న్యూస్ హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాసరాజ్ చెప్పారు. ఈసీ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో సీఈవో సోమవారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర వస్తు రవాణాపై నిఘా పెట్టామని, పోలీసులతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగాలు విస్తృత తనిఖీలు చేపడుతున్నాయని తెలిపారు. 24 గంటలు పనిచేసేలా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ఉంటే సంబంధిత పత్రాలను చూపాలని, లేదంటే సీజ్ చేస్తారని చెప్పారు. 35,385 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని.. 54,353 ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 8,54,491 ఓట్లు తొలగించామన్నారు. ఈ సారి ఓటర్ల జాబితాలో 18-19 ఏళ్ల యువ ఓటర్లు 8,87,717 మంది ఉన్నారని, 85 ఏళ్లు పైబడిన వారు 1,94,082బీ దివ్యాంగులు 5,26,340 మంది ఉన్నట్లు సీఈవో వెల్లడించారు.

వివరాలు 2లో..

## ఢిల్లీ జల్‌బోర్డు అక్రమాలపై ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా



- ఢిల్లీ మద్యం కేసులో ఈడీ విచారణకు పలుమార్లు ఢిల్లీ సీఎం గైర్హాజరు
- ఢిల్లీ జల్‌బోర్డు అక్రమాలపై విచారణకు హాజరు కావాల్సిందిగా ఈడీ నోటీసులు
- ఈసారి కూడా డుమ్మా కొట్టిన కేజ్రీవాల్
- సమన్లు చట్టవిరుద్ధమన్న ఆమ్ ఆద్మీ పార్టీ

వివరాలు 2లో..

## ఎలక్టోరల్ బాండ్లపై ఎస్‌బీఐకి కీలక ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు




- వివరాలన్నీ తప్పనిసరిగా వెల్లడించాల్సిందేనన్న రాజ్యాంగ ధర్మాసనం
- క్రమసంఖ్యతో సహా చెప్పాల్సిందేనంటూ ఆదేశాలు
- గురువారం సాయంత్రం 5 గంటల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలన్న సుప్రీం
- బ్యాంకు నుంచి వివరాలు అందినవెంటనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఈసీకి ఆదేశం

వివరాలు 2లో..

## సోనియాగాంధీ, ప్రియాంకగాంధీలను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



- టెన్ జన్‌పథ్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై వారి మధ్య చర్చ
- ప్రియాంక గాంధీని కలిసిన ఫొటోను షేర్ చేసిన రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## ప్రజాగళం పేరుతో మరిన్ని సభలు నిర్వహించాలని టీడీపీ నిర్ణయం!



- ఆదివారం నాడు చిలకలూరిపేటలో ప్రజాగళం సభ
- నిన్నటి సభ తీరుతెన్నులపై నేడు చంద్రబాబు సమీక్ష
- ఎన్డీయే కూటమిని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే ప్రజాగళమే సరైనదన్న చంద్రబాబు

వివరాలు 2లో..

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తా

- భవిష్యత్తులో ప్రవీణ్ కుమార్‌కు మరిన్ని ఉన్నత పదవులలో అవకాశాలు కల్పిస్తామన్న కేసీఆర్
- రానున్న రోజుల్లో అద్భుతమైన విజయం సాధిస్తామని ధీమా
- అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడాలని పిలుపు



సీకే న్యూస్ హైదరాబాద్ :ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తానని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ప్రవీణ్ కుమార్ నేడు బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... భవిష్యత్తులో ప్రవీణ్ కుమార్‌కు మరిన్ని ఉన్నత పదవులలో

వివరాలు 2లో..

## ప్రతీ తల్లీ, ప్రతీ కూతురూ శక్తి స్వరూపమే.. వారిని కాపాడుకుంటా

- శక్తిని నాశనం చేస్తామని కొందరు ఛాలెంజ్ లు చేస్తున్నారు.. సవాల్ స్వీకరిస్తున్నానన్న ప్రధాని
- వారి నుంచి తన తల్లులను, సోదరీమణులను కాపాడుకుంటానని వెల్లడి
- తాను భారత మాత పూజారినంటూ జగిత్యాల సభలో మోదీ వ్యాఖ్యలు
- న్యాయ్ యాత్ర ముగింపు సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై పరోక్షంగా ఫైర్



సీకే న్యూస్ హైదరాబాద్ :దేశంలోని ప్రతీ తల్లీ, ప్రతీ కూతురూ శక్తి స్వరూపమేనని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత మాతతో పాటు ప్రతీ తల్లిని, ప్రతీ సోదరీమణిని శక్తి స్వరూపంగా పూజిస్తానని చెప్పారు. ఇలాంటి శక్తి స్వరూపాన్ని నాశనం చేస్తామంటూ కొందరు ఛాలెంజ్ చేస్తున్నారని రాహుల్ గాంధీ పేరు ఎత్తకుండా విమర్శించారు. ఆ ఛాలెంజ్ ను తాను స్వీకరిస్తున్నానని, దేశంలోని శక్తి స్వరూపాన్ని తన ప్రాణమిచ్చైనా కాపాడుకుంటానని మోదీ పేర్కొన్నారు. జగిత్యాలలో జరుగుతున్న బీజేపీ విజయసంకల్ప వేదికపై మాట్లాడుతూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని ప్రతీ మహిళా నాకు ఓ శక్తి స్వరూపమే. చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతానికి శివశక్తి అని నామకరణం చేశాం. అలాంటి శక్తిని వినాశనం

వివరాలు 2లో..

## 27 నుంచి జగన్ బస్సు యాత్ర..

**ప్రజల మధ్య ఉంటూ.. ప్రజల మధ్యే నిద్ర!**



- రెండో సారి విజయమే లక్ష్యంగా జగన్ కార్యాచరణ
- మేమంతా సిద్ధం పేరుతో ప్రజల్లోకి వెళ్లనున్న సీఎం
- ప్రజల మనసుల్లో ఏముందో తెలుసుకునే ప్రయత్నం

వివరాలు 2లో..

## ఏపీపీఎస్సీ చైర్మన్ గా కొనసాగే అర్హత సవాంగ్ కు లేదు



- 2018 నాటి గ్రూప్-1 మెయిన్స్ ను రద్దు చేసిన హైకోర్టు
- ఆధారాలతో సహా వస్తానంటూ గౌతమ్ సవాంగ్ కు పట్టాభి సవాల్
- కోర్టులను కూడా తప్పుదోవ పట్టించారని ఆరోపణ

వివరాలు 2లో..

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తా

- **మొదటి పేజి తరువాయి**

అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీని నిర్మాణం చేసుకుందాం... కమిటీలు వేసుకుందామని తెలిపారు. ఇక్కడే నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహించుకుందామని సూచించారు. రానున్న రోజుల్లో మనం అద్భుతమైన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

తాను తెలంగాణ ప్రజల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడానన్నారు. వందలాది సంఘటనలను ఉద్యమంలో చూశానని... ఆంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమం అంటే నినాదాలు చేస్తూ చేతిలో రాళ్లు పట్టుకోవడం కాదని... ఉద్యమానికి ఒక పద్ధతి , సిద్ధాంతం ఉంటుందన్నారు. వ్యవసాయం స్థిరీకరణ జరగాలని రైతు బంధు తీసుకువచ్చినట్లు చెప్పారు. దళితబంధు తెచ్చినా దళిత సమాజం ఎందుకు ఈ పథకాన్ని అభినందించలేదని వాపోయారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తాను పడ్డ అవమానాలు, తిట్లు, ఇబ్బందులు ఎవరు పడలేదన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఐదు వేల కోట్ల రూపాయలు ఇచ్చి, కేంద్రంలో ఒక పదవి ఇస్తామని తనకు కొందరు ఆఫర్ చేశారని గుర్తు చేసుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడాలని... సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో దళిత బంధు ఇస్తే అంబేద్కర్ మనవడు ఆశ్చర్యపోయారని పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే ఇతర రాష్ట్రాల నుంచి చాలామంది వచ్చి అంబేద్కర్ ఇల్లు అని అభినందించారన్నారు. తెలంగాణలో దళితుల మీద దాడి జరిగితే ఎందుకు నిలదీయడం లేదో చెప్పాలన్నారు.

# ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా కొనసాగే అర్హత సవాంగ్ కు లేదు

ఏపీపీఎస్సీ 2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను ఏపీ హైకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. జవాబు పత్రాలను పలుమార్లు మూల్యాంకనం చేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఈ క్రమంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా కొనసాగే అర్హత గౌతమ్ సవాంగ్ కు లేదని స్పష్టం చేశారు. మా వద్ద ఉన్న ఆధారాలతో వస్తా... మీడియా సమక్షంలో సవాంగ్ చర్చకు సిద్ధమా? అని పట్టాభి సవాల్ విసిరారు. తప్పు చేసి కూడా ఇంకా బుకాయిస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ తొలగించకముందే సవాంగ్ రాజీనామా చేయాలని పట్టాభి డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షకు సంబంధించి 2021 డిసెంబరు నుంచి 2022 ఫిబ్రవరి మధ్య మాన్యువల్ వాల్యుయేషన్ జరిగిందనడానికి ఆధారాలు కూడా ఉన్నాయని, వాల్యుయేషన్ తర్వాత కోర్టును కూడా తప్పుదోవ పట్టించాలని చూశారని పట్టాభి విమర్శించారు. 2022 మార్చి 25 తర్వాతే మాన్యువల్ మూల్యాంకనం జరిగినట్టు రెండు సార్లు కోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని ఆరోపించారు. ఓసారి వాల్యుయేషన్ అయ్యాక రెండోసారి ఎలా చేస్తారని పట్టాభి ప్రశ్నించారు. సీతారామాంజనేయులే రెండోసారి వాల్యుయేషన్ జరపాలని లేఖ రాశారని వెల్లడించారు. రెండోసారి వాల్యుయేషన్ చేయలేదని కోర్టులకు చెప్పారని వివరించారు. "గ్రూప్-1లో అక్రమాలను ఆధారాలతో సహా చూపిస్తున్నా బుకాయిస్తారా? మాన్యువల్ మూల్యాంకనం చేయించకపోతే హాయ్ ల్యాండ్ వారికి రూ.20 లక్షలు ఎందుకు చెల్లించారు? ఒకసారి వాల్యుయేషన్ చేశారు... మళ్లీ వాల్యుయేషన్ చేయించారు. రెండో పర్యాయం వాల్యుయేషన్ కు రూ.20 లక్షలు చెల్లించారు. స్ట్రాంగ్ రూమ్, డీలక్స్ రూమ్ లు వంటి వాటికి జీఎస్టీతో కలిపి రూ.20,06,000 చెల్లించారు" అని పట్టాభి ఆరోపించారు. బందోబస్తు కోసం కర్నూలు నుంచి వచ్చిన 30 మంది పోలీసులను పిలిచి మాట్లాడదామా గౌతమ్ సవాంగ్? అంటూ సవాల్ విసిరారు. వాల్యుయేషన్ చేయించకపోతే పోలీసులను ఎందుకు పంపారని నిలదీశారు.

## లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

- **మొదటి పేజి తరువాయి**

లోక్‌సభ ఎన్నికల్లో చిన్న నియోజకవర్గం మహబూబాబాద్ అని, అతిపెద్ద నియోజకవర్గం మల్కాజిగిరి అని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వాడకూడదన్నారు. అభ్యర్థులు, పార్టీల నేతలు చేపట్టే రోడ్ షోలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలకు, స్కూల్ డ్రెస్‌లతో వచ్చేవారికి అనుమతి లేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల కోసం డీఈవో, ఆర్వో, పోలీసు అధికారులకు ఢిల్లీలో శిక్షణ ఇచ్చామని,మరికొంత మందికి శిక్షణ ఇవ్వాల్సి ఉందని చెప్పారు.

**పోస్టల్ ఓటింగ్ సమస్యకు పరిష్కారం**

అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ ఓటింగ్‌కు సంబంధించిన సమస్య తలెత్తిందని.. ఈ సారి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, పోలీసులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దృష్టి సారించామని వికాసరాజ్ తెలిపారు. ఈసారి పోస్టల్ ఓటింగ్‌ను కొత్త సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే 85 ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు ఏప్రిల్ 22లోపు 'ఇంటి వద్దే ఓటు' కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో నిబంధనల ఉల్లంఘన, ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు విజిల్ యాప్‌ను, టోల్ ఫ్రీ నంబర్ 1950ను వాడుకోవాలని చెప్పారు. అదేవిధంగా పార్టీల ర్యాలీలు, సభలకు అనుమతులను సువిధ యాప్ ద్వారా తీసుకోవాలని సూచించారు. పత్రికలు, వార్తా చానళ్లు, సినిమా హాళ్లలో ప్రచార ప్రకటనలు, బల్క్ వాయిస్ మెసేజ్‌లు, బల్క్ వీడియో మెసేజ్‌లు చేయదలచిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి పొందాలని సూచించారు.

## ప్రజాగళం పేరుతో మరిన్ని సభలు నిర్వహించాలని టీడీపీ నిర్ణయం!

టీడీపీ-జనసేన-బీజేపీ మధ్య పొత్తు ఖరారయ్యాక తొలిసారిగా నిన్న పల్నాడు జిల్లా బొప్పూడి వద్ద ప్రజాగళం సభ నిర్వహించారు. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ హాజరయ్యారు. నిన్న ప్రజాగళం సభ జరిగిన తీరుపై చంద్రబాబు అందుబాటులో ఉన్న టీడీపీ సీనియర్ నేతలతో నేడు సమీక్ష నిర్వహించారు. కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, సభ విజయవంతం అయిందనే టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి.

కాగా, ఎన్డీయే కూటమిని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే ప్రజాగళం పేరే సరైనదని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే, రాష్ట్రంలో ప్రజాగళం పేరుతో మరిన్ని సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు టీడీపీ వర్గాలు ప్రజాగళం సభల రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నాయి. టీడీపీ ఇంకా 16 మంది అసెంబ్లీ అభ్యర్థులను, 17 మంది ఎంపీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ జాబితాలు మరో రెండ్రోజుల్లో ప్రకటించే అవకాశాలున్నాయి. అనంతరం చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లనున్నారు. ఎన్నికలకు తగినంత సమయం ఉండడంతో కూటమిలో ఉత్సాహం పెల్లుబుకుతోంది. మే 13న పోలింగ్ జరగనుంది. అప్పట్లోగా ప్రజాగళం సభలను విస్తృతస్థాయిలో నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కూటమి భావిస్తోంది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చబోం... పడిపోతే కాపాడలేం

లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కచ్చితంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ పడగొట్టబోదని... అదే సమయంలో ప్రభుత్వం పడిపోతుంటే తాము కాపాడలేమన్నారు. తమ ప్రభుత్వాన్ని పడగొడతామని బీజేపీ నేతలు అంటున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారు. ఈ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సోమవారం కౌంటర్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి గేట్లు తెరిచామని చెబుతున్నారని... కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ గేట్ల నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు.

లోక్ సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు దేశంలో ఎక్కడా లేని కాంగ్రెస్ పార్టీ మనకు తెలంగాణలో అవసరమా? అని ప్రశ్నించారు. రేపు దేశమంతా కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ రాజకీయంగా విఫలమైన నాయకుడన్నారు. ప్రధాని మోదీకి సరితూగే వ్యక్తి ప్రతిపక్షంలో లేరన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కచ్చితంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే ప్రజలంతా లోక్ సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి రావాలని కోరారు. కుటుంబ పాలన, వంశపారంపర్య పాలన, కుల పాలన, అవినీతి పాలనకు తెరదీయాలంటే బీజేపీ రావాలన్నారు.

## ప్రతీ తల్లీ, ప్రతీ కూతురూ శక్తి స్వరూపమే.. వారిని కాపాడుకుంటా

- **మొదటి పేజి తరువాయి**

చేస్తామని కొంతమంది బయలుదేరారు. ఇప్పుడు శక్తి వినాశకారులకు, శక్తిని పూజించే వారికి మధ్య పోరాటం మొదలైంది. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందనేది జూన్ 4న తెలుస్తుంది' అని మోదీ చెప్పారు. శక్తిని ఖతమ్ చేస్తానన్న రాహుల్ గాంధీ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నానని, విపక్ష కూటమి నుంచి శక్తిని కాపాడుకుంటానని మోదీ పేర్కొన్నారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల పండగ..**

ప్రపంచలోనే అతిపెద్ద ఎన్నికల పండగ మన దేశంలో మొదలైందని మోదీ అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మే 13న తెలంగాణ ప్రజలు చరిత్రను తిరగరాయబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకి ఆదరణ పెరుగుతోందని, వికసిత్ భారత్ కోసం తెలంగాణ ప్రజలు బీజేపీకి అండగా నిలబడబోతున్నారని చెప్పారు. మూడు రోజుల్లో తాను రెండుసార్లు తెలంగాణకు వచ్చానని, తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ చిత్తశుద్ధితో ఉందన్నారు. రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మోదీ చెప్పారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే

కూటమికి 400 సీట్లకు పైగా వస్తాయని దీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ అబ్ కీ బార్ 400 కే పార్ నినాదం వినిపిస్తోందని చెప్పారు. ఈ లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ పని ఖతమైపోతుందని జోస్యం చెప్పారు. 'ప్రధాని మోడీ 400 దాటాలి.. బీజేపీకి ఓటు వేయాలి' అని తెలుగులో చెప్పి బీజేపీ కార్యకర్తలు, సభకు వచ్చిన జనాలను మోదీ ఉత్సాహపరిచారు.

**రాహుల్ గాంధీ ఏమన్నారంటే..**

న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా ముంబైలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం ఓ శక్తి విర్రవీగుతోందని ఆరోపించారు. ఆ శక్తిని అణచివేయడానికి, దానిని నాశనం చేయడానికి మిగతా పార్టీలతో కలిసి పోరాడుతున్నామని చెప్పారు. ఇండియా కూటమి సంఘటితంగా ఈ శక్తిపై పోరాటం చేస్తుందని చెప్పారు.

## కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం

భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన వెలువరించింది. ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్రలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. కోస్తాంధ్ర జిల్లాల్లో కొన్ని చోట్ల 6 సెం.మీ నుంచి 12 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఝార?ండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని ఐఎండీ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఎల్లుండి అల్లూరి సీతారామరాజు జిల్లా, కోనసీమ అంబేద్కర్ జిల్లా, తూర్పు గోదావరి జిల్లాలో ఉరుములు, పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏలూరు, గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వివరించింది. అదే సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

## 27 నుంచి జగన్ బస్సు యాత్ర..

ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు విజయమే లక్ష్యంగా ప్రచారపర్వంలో దూసుకుపోతున్నాయి. వైసీపీ అధినేత, సీఎం జగన్ కూడా సిద్ధం సభలతో ప్రచారాన్ని ప్రారంభించారు. జగన్ రానున్న రోజుల్లో ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. వైనాట్ 175 అనే సింగిల్ టార్గెట్ తో జగన్ ప్రజల్లోకి వెళ్తున్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించబోతున్నా రు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మాట్లాడుతూ... మేమంతా సిద్ధం పేరుతో జగన్ ప్రజల్లోకి వెళ్లబోతున్నారని చెప్పారు. ఈ నెల 27 నుంచి జగన్ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. సిద్ధం సభలు జరిగిన నాలుగు ప్రాంతాలు మినహా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో సభలు జరుగుతాయని చెప్పారు. ప్రతి రోజు జగన్ ప్రజల్లోనే ఉంటారు... రాత్రి కూడా ప్రజల మధ్యే నిద్రిస్తారని తెలిపారు. ప్రజల మనసుల్లో ఏముందో తెలుసుకునే ప్రయత్నం జగన్ చేస్తారని చెప్పారు. రేపు పూర్తి షెడ్యూల్ వెల్లడిస్తామని తెలిపారు.

## సోనియాగాంధీ, ప్రియాంకగాంధీలను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ప్రియాంకగాంధీతో భేటీ అయ్యారు. ఈ రోజు ముంబై నుండి నేరుగా ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి టెన్ జన్‌పథ్‌కు వెళ్లారు. అక్కడే ఉన్న రాహుల్ గాంధీతోనూ ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలు... అమలు చేసిన హామీలపై వారితో చర్చించినట్లుగా తెలుస్తోంది.తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కూడావారితో చర్చించారని తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. రేపు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ సమావేశమై అభ్యర్థులను ఖరారు చేయనుంది. ప్రియాంక గాంధీని కలిసినట్లు సీఎం రేవంత్ రెడ్డి తన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొని... ఫొటోను షేర్ చేశారు.

## ఢిల్లీ జల్‌బోర్డు అక్రమాలపై ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

ఢిల్లీ జల్‌బోర్డులో అక్రమాలకు సంబంధించి నమోదైన మనీలాం డరింగ్ కేసులో ఈడీ విచారణకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోమారు డుమ్మాకొట్టారు. ఈ కేసులో సోమవారం తమ ఎదుట హాజరై స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ ఈడీ సమన్లు జారీ చేసింది. యథాప్రకారంగానే ఈ సమన్లను కూడా కేజ్రీవాల్ పట్టించుకోలేదు. ఈ సమన్లను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చట్టవ్యతిరేకమని కొట్టిపడేసింది.

మనీలాండరింగ్ కింద కేజ్రీవాల్‌పై నమోదైన రెండో కేసు ఇది. ఇప్పటికే ఆయన ఢిల్లీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ కేసులోనూ ఈడీ పలుమార్లు నోటీసులు జారీచేసినా ఢిల్లీ సీఎం పక్కనపెట్టారు. జల్‌బోర్డు అక్రమాలకు సంబంధించి దర్యాప్తులో భాగంగా ఈడీ గత నెలలో కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు, ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఢిల్లీ జల్‌బోర్డు మాజీ సభ్యుడు, ఓ చార్టెడ్ అకౌంటెంట్ ఇళ్లపై దాడిచేసింది. ఎన్‌కేజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు అర్హత లేకున్నా రూ. 38 కోట్ల విలువైన ఢిల్లీ జల్‌బోర్డు కాంట్రాక్ట్‌ను అక్రమంగా కట్టబెట్టారన్న ఆరోపణలపై కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసింది.

## ఎలక్టోరల్ బాండ్లపై ఎస్‌బీఐకి కీలక ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోమారు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆయా రాజకీయ పార్టీలకు వ్యక్తులు, కంపెనీలు విరాళాలు ఇచ్చేందుకు అనుమతించిన ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటినీ తప్పనిసరిగా వెల్లడించాల్సిందేనని భారతీయ స్టేట్‌బ్యాంకు (ఎస్‌బీఐ)ను ఆదేశించింది. అంతేకాదు, ప్రతి బాండ్ క్రమసంఖ్య కూడా అందులో పేర్కొనాల్సిందేనంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అందజేసే విరాళాలపై ఎస్‌బీఐ అందించిన అసంపూర్ణ డేటాపై దాఖలైన పిటిషన్‌పై నేడు విచారణ జరగ్గా అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీచేసింది. బ్యాంకు అధీనంలో ఉన్న ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని బహిర్గతం చేయాలని తాము కోర్టుకుంటున్నట్టు జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. అంతేకాదు, తాము ఎలాంటి వివరాలను దాచిపెట్టలేదని స్పష్టం చేస్తూ గురువారం సాయంత్రం 5 గంటలలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ చైర్మన్‌ను ఆదేశించింది. బ్యాంకు నుంచి ఆ వివరాలు అందిన వెంటనే వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

# సింగరేణి కార్మికుని ఔదార్యం రాయన్న పేటలో సామాజిక సేవా కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,** ఓసి 2 డి సి ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్న డి వెంకటేశ్వర్లు తమ తాత దాసరి లక్ష్మయ్య జ్ఞాపకార్థం సోమవారం మధ్యాహ్నం మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అశ్వాపురం మండలం పరిధిలోని రాయన్నపేట వలస గొత్తి కోయల కుటుంబాలకు 30 మంది యువకులకు దుస్తులు మరియు 60 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లి దండ్రులతో పాటు తమ పూర్వీకుల జ్ఞాపకార్థం నిరుపేదలకు దుస్తులు మరియు భోజనాలు ఏర్పాటు చేయటం తన బాధ్యతగా గుర్తెరిగి తన కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నానని అన్ని విధాలుగా సహకరించిన సింగరేణి సేవా సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతను తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగి పీకా శంకర్ (ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ కె సి ఎస్ పి) పి మంగయ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు అంగోత్ మంగీలాల్, గ్రామస్తులు భీమయ్య,కుంజా రమేష్, కుమార్, శంకర్, శివ, దేవేందర్,శీను, లక్ష్మి, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో విద్యార్థుల కొరకు మేధాసూక్త పారాయణం .....

● ముడుపులు కట్టి ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎందరో .....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 18,**
భద్రాద్రి దివ్యక్షేత్రం లో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహుని సన్నిధి ప్రతి నిత్యం భక్తుల రాకతో భక్తజన సంద్రంగా మారుతున్నది. ఈరోజు పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవడం తో ఉదయం నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వామి వారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరిగినది. ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరడంతో పాటు విద్య ఉద్యోగాలలో కూడా విజయం సాధించడం తో దేశ నలుమూలల నుండి అనేక మంది భక్తులు వచ్చి స్వామి వారికి ముడుపులు కడుతూ పూజలు చేస్తున్నారు.ఈ సందర్బంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి ఎన్నో లీలలు చూపుతున్నాడని ఇక్కడ ముడుపులు కట్టిన ఎంతో మందికి గత కొన్ని సంవత్సరాల నుండి విశేష ఫలితాలు వస్తున్నాయని అన్నారు అలానే సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడం తో ఉదయం నుండే సాలగ్రామ సన్నిధి సందడిగా మారిందని అన్నారు అంతేకాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక పాఠశాలల నుండి గత కొన్ని రోజులుగా అనేక మంది విద్యార్థులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థుల కొరకు ప్రతి సంవత్సరం 41 రోజులపాటు మేధాసూక్త పారాయణం, సరస్వతి హెూమం, హయగ్రీవ అర్చన నిర్వహిస్తుంటామని అన్నారు.

# కార్పొరేటర్ల కు శుభాకాంక్షలు తెలిజేసిన ఒంగోలు మేయర్



**సి కె న్యూస్ ఒంగోలు మండల ప్రతినిధి రవికుమార్:** ఈరోజు నగరపాలక సంస్థ నందు కార్పొరేటర్లుగా ఎన్నుకోబడి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మరియు నగరాభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన గౌరవ కార్పొరేటర్ లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత గారు వారి స్వగృహం నందు నగర కార్పొరేటర్ లందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేసి గౌరవించుకున్నారు ఇలాగే పట్టణ అభివృద్ధికి పేరు తెచ్చి అభివృద్ధి విజయపథంలో తీసుకెళ్తామని గౌరవ ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి గారు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని తెలియజేసి ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు చెప్పారు ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి గారు పాల్గొనడం చాలా సంతోషమని బాలినేని గారి కుటుంబం ప్రజలకు మంచి చేయడంలో నగర అభివృద్ధి కొరకు ఎంతో పాటు పడుతుందని తెలియజేశారు అనంతరం బాలినేని ప్రణీత్ రెడ్డి గారితో గౌరవ కార్పొరేటర్లందరూ మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

# గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతి జరుపుదాం.

● పి డి ఎస్ యు-పి వై ఎల్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,** ఈనెల 15 నుంచి 23 వరకు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ల 93వ వర్ధంతులను గ్రామ గ్రామాన జరపాలని కోరుతూ పాల్వంచలో సోమవారం పి డి ఎస్ యు, పి వై ఎల్,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నటరాజ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంకి పి డి ఎస్ యు నాయకులు తుక్కాని లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడాల ఆడించిన విప్లవ వీర కిశోరాలు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ మరణించి 93 సంవత్సరాలు అవుతున్న వారి చేసిన త్యాగం మరువలేనిది అని ఆయన అన్నారు. అతి చిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం ఎదురుకోవడం ఎలానో తెలుసుకున్నాడు,ఎర్ర కరపత్రాలతో ప్రజల్ని చైతన్యవంతం చేశాడు.పార్లమెంటుపై బాంబు విసిరి బ్రిటీష్ గుండెల్లో గుబులు పుట్టించాడు. నునుగు మీసాల వయసు లో ఉరికంబాన్ని ముద్దాడి చిరునవ్వుతో మరణించారు.విప్లవ వీర కిశోరాలు
కామ్రేడ్ భగత్ సింగ్ చేసిన త్యాగాన్ని మర్చిపోయి నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని ఆ క్రమంలోనే వీరోచితంగా పోరాడిన రైతులపై టియర్ గ్యాస్ లు, దాడులు లాఠీచార్జీలు కాల్పులు జరిపి రైతులని భయభ్రాంతులకు గురిచేస్తు కాల్చి చంపుతున్నారు. రాబోయే తరానికి కాబోయే బావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులపై జాతీయ నూతన విద్యా విధానం 20 20 పేరుతో కొత్త పాఠ్యాంశాలను తీసుకొచ్చి విద్యార్థుల మెదళ్లను కులమత భావజాలంతో నింపుతుంది,మరోపక్క దేశంలో అడవుల నుండి ఆదివాసీలను గెంటి వేయడం కోసం కార్పొరేట్ శక్తులని పెంచి పోషిస్తూ నూతన అటుకు సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టం తీసుకొస్తు 1/70 యాక్ట్,పిసా యాక్టులను తుంగలో తొక్కుతుందని వారన్నారు. దేశంలో దేవుడి పేరుతో రాజకీయం చేస్తూ హిందూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తు అల్లర్లు సృష్టిస్తుందని అందులో భాగమే మణిపూర్ ఘటనలని ఆయన తెలియజేశారు. నూతన విద్యా విధానం రద్దు చేయాలని గ్రామాలలో విద్య వైద్యం అందించాలని నూతన ఆర్థిక సంరక్షణ నియమాలను రద్దు చేయాలని మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 15 నుంచి 23 వరకు గ్రామ గ్రామాన భగత్ సింగ్,రాజగురు, సుఖ్ దేవ్ వర్ధంతులను జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరమల్ల మల్లయ్య,ఐ ఎఫ్ టి యు నాయకులు ఎర్నం శ్రీనివాస్,కల్లేం కళింగరెడ్డి,పి వై ఎల్,పి డి ఎస్ యు నాయకులు రాము రాజు, రమేష్, మైసా,యన్ భాస్కర్, ప్రసాదు, పవన్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 18:** సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికొచ్చీ రాగానే “పూసపల్లి కుట్ర కేసు” ను బనాయించిందని, ఇది అత్యంత దుర్మార్గమైనదని,ప్రజాపాలనగా చెప్పుకొంటున్న కాంగ్రెస్ పాలన బీజేపీ, బీఆరెస్ పాలనల కొనసాగింపుకు నిదర్శనమని %జూ×(వీ-రా%) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు.ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ తదితరులను ఖమ్మం సమీపంలో ఫిబ్రవరి 14న అరెస్టుచేసి,17న రిమాండ్ చేసారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు పరిసరాలలోని పూసపల్లి వద్ద అరెస్టును చూపించిన రిమాండ్ రిపోర్టులో తప్పుడు పద్ధతులకు పోలీసులు పాల్పడి, యీ కేసులో మొత్తం సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అగ్ర నాయకత్వాన్ని ఇరికించారని అన్నారు.సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్ర కార్యదర్శులతో పాటు గత 40-50 సంవత్సరాలుగా బహిరంగంగా ప్రజాసంఘాలల్లో పనిచేస్తున్న నాయకులను యీ కేసులో ఉద్దేశపూర్వకంగానే కావాలనే యిరికించారని అన్నారు.మా పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావును, పార్టీ రాష్ట్ర నాయకులు, ‘రైజింగ్ న్యూడెమోక్రసీ’ సహ సంపాదకులుగా పనిచేస్తున్న కామ్రేడ్ కె. గోవర్ధన్, బయ్యారం మాజీ జెడ్పిటిసి, అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న కామ్రేడ్ గౌని ఐలయ్య, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జె.సీతారామయ్య, తదితరులపై
రాజద్రోహం,అక్రమ ఆయుధాల చట్టంలోని పలు సెక్షన్ల క్రింద కేసును మోపారని,పోలీసులు అల్లిన యీ కట్టుకథలను ప్రజలు, ప్రజాస్వామికవాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు.
గత 40-50 సంవత్సరాలనుండి వివిధ ప్రజా సంఘాలలో పూర్తి స్థాయి నాయకులుగా,కార్యకర్తలుగా పనిచేస్తున్న వారిని నిషేధిత పార్టీకి చెందిన వారిగా చూపడం అత్యంత దుర్మార్గమైనదని, బలమైన విద్యార్థి,కార్మిక, రైతు-కూలీ, మహిళా,యువజన, సాంస్కృతిక సంఘాలను కలిగి అనేకానేక ఉద్యమాలను, పోరాటాలను,ఆందోళనలను నడిపిన న్యూడెమోక్రసీ నాయకులను నిషేదిత నక్సలైట్ పార్టీకి చెందిన వారిగా పేర్కొనడం హాస్యాస్పదమని అన్నారు.ప్రజాస్వామిక పాలన సాగిస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలి తప్పుడు కేసులను బనాయించటం నిర్బంధ,అప్రజాస్వామిక పాలనకు పూనుకోవటం గర్హనీయమని,పూసపల్లి కుట్రకేసును బేషరతుగా ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో %రూ×వీసెూ% జిల్లా కార్యదర్శి కె. అడివెయ్య, పార్టీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరీ సహదేవ్ నాయకులు గడ్డం నాగరాజు ఎలగందుల సిద్దులు టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి బూస శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..


# ఆలేరు మున్సిపాలిటీ లోని నాలుగో వార్డ్ సుభాష్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

● ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 18:** ఆదివారం రోజున ఆలేరు పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలోని మహాలక్ష్మి రైస్ మిల్ ఆయిల్ మిల్ నుండి శివాలయం వరకు ఉన్న మురికి కాల్వలను సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు,ఈ మురికి కాలువలు శిథిలావస్థకు చేరినాయని పూడిక సరిగా తీయకపోవడం వలన కాలువలోని నీరు ఇళ్లలోకి వచ్చే పరిస్థితులు దాపురించాయని కాలనీవాసులు పలువురు వాపోయారు,
సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ గత 20 -30 సంవత్సరాలుగా నిర్మించిన మురుగు కాలువలు కూలిపోవడం వలన నీరు ప్రవహించలేని పరిస్థితి వచ్చాయని ఆయిల్ మిల్ దగ్గర మురికి కాలువ నిర్మించినప్పటికీ మిగతా కాలువలతో లెవెల్ పరిశీలన చేయకపోవడం వలన ప్రధాన కాలువగా ఉన్న ఈ కాలువ చుట్టూ ఉన్నటువంటి మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయిందని దీనివల్ల సుభాష్ నగర్ లోని అనేక కాలనీల ప్రజలు దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగాయని అనేక విధాలైన ఆరోగ్య సమస్యలతో అవస్థలు పడుతున్నట్టుగా ఆయన తెలిపారు మున్సిపల్ పాలకవర్గం తమ అంతర్గత కుమ్ములాటలు రియల్ ఎస్టేట్ పంచాయతీలు తప్ప ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని అన్నారు సుభాష్ నగర్ లోని వెనుకబడి తరగతులు దళితులు నివసించడం వలన దీన్ని పాలకవర్గం నిర్లక్ష్యం చేసిందని పాలకవర్గంలో ఉన్నటువంటి కౌన్సిలర్లు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్లు కొట్టకముందే సీసీ రోడ్లు మురికి కాలువలు
నిర్మించుకుంటున్నారని అధిక శాతం దళితులు వెనుకబడ్డ వర్గాల వారు నివసిస్తున్నటువంటి ఇలాంటి కాలనీలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.అంతేకాకుండా
మున్సిపల్ అధికారులు నిర్బంధంగా ట్యాక్స్ వసూలు చేస్తున్నారని టాక్స్ వసూలు కోసం వస్తున్నటువంటి అధికారులు ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు తమ కనీస అవసరాలు అయినా మురుగు కాలువ నిర్వహణ గురించి ప్రశ్నిస్తే దాంతో మాకు సంబంధం లేదు టాక్స్ కట్టకపోతే మీ ఇంటి తలుపులు ఇతర వస్తువులు తీసుకెళ్తామని బెదిరిస్తున్నారని తెలిపారు అధికారులు తమ తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితువు పలికారు.సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ ఆయిల్ మిల్ నుండి శివాలయం వరకు ఉన్న మురికి కాలువను యుద్ధ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా నిర్మించాలని మున్సిపల్ పాలకవర్గం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఇక్కడి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు తాళ్లపల్లి గణేష్ చింతల నాగరాజు బోనగిరి గణేష్
మొగిలి పాక కృష్ణ దండు నాగరాజు బొడ్డు కుమార్ బొడ్డు శివ వినోద్ చింతల చింటూ మొగిలి పాక నరసింహులు విజయేందర్ నరసింహులు ముక్క నరసింహులు తదితరులు పాల్గొన్నారు...



# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్ ప్రియతమ్



**సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 18**
తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనముల రేవంత్ రెడ్డి .కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా.
ఎన్ ప్రియతమ్ ను నియమించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ప్రియతమ్ అన్నకు శుభాకాంక్షలు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ జిల్లా ఇన్చార్జి కొండ సురేఖకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి అన్నకు పేరుపేరునా వారికి కృతజ్ఞతలు తెలపుతున వారు. చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు .స్టాలిన్ నర్సింలు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ పెట్టినందుకు రాజకీయ రంగు పూసి అత్యుత్సాహము ప్రదర్శించిన గూడూరుమునిసిపల్ సిబ్బంది.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి కూడా రాజకీయ రంగు రుద్దు తున్నగూడూరు మున్సిపాలిటీలోని కొంతమంది సిబ్బంది.




**సీ కే న్యూస్ :** తిరుపతి జిల్లా గూడూరు పట్టణం లోని,గూడూరు ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజీ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కార్మికులు అంబేద్కర్ మీద అభిమానంతో విగ్రహం పెట్టుకునే స్తోమత లేక, ఫ్లెక్స్ ఏర్పాటు చేసుకొని ఉంటే దాన్ని తీసేయాలని హుకుం జారీ చేసిన కొంతమంది మునిసిపాలిటీ సిబ్బంది.అదేమిటి మా ఫ్లెక్స్ మీద ఎక్కడ కూడా రాజకీయ సంబంధించిన ఫోటోలు కానీ ఏమీ లేవు కదా అని కొందరు అంబేద్కర్ అభిమానులు ప్రశ్నిస్తే మున్సిపాలిటీ సిబ్బంది దానికి సమాధానం గా,అంబేద్కర్ గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ లో న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని,అందువల్ల ఆయన ఫోటో కూడా మీరు తీసేయాలి అనిహుకుం జారీ చేసి వెళ్లారు.ఇది ఎక్కడి న్యాయం?ఎక్కడాలేనిది గూడూరు మున్సిపాలిటీలో కొంతమంది సిబ్బంది అంబేద్కర్ గారికి కూడా రాజకీయ రంగు పులుముతున్నారు. అంబేద్కర్ ఎటువంటి రాజకీయ సంబంధం లేదు కాబట్టి అంబేద్కర్ ఫోటోను తీసేయాలని చెప్పిన,అంబేద్కర్ కి రాజకీయ రంగు పులమడానికి ప్రయత్నించిన మునిసిపాలిటీ సిబ్బందిని గుర్తించి వారి మీద చర్య తీసుకోవాలని గూడూరు రెవిన్యూ డివిజన్ అధికారిని అంబేద్కర్ వారసులు కోరుకుంటున్నారు.

# జిల్లా డిజాస్టర్ మేనేజిమెంట్ పై ఈనెల చివరిలోగా సమాచారం అందించాలి..



- జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 18:**జిల్లా డిజాస్టర్ మేనేజిమెంట్ పై ఈనెల చివరిలోగా సమాచారం అందించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు.సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర విపత్తుల సంస్థ,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా జాతీయ విపత్తుల మేనేజిమెంట్ పై తీసుకోవలసిన చర్యలను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ....జాతీయ విపత్తులు ఏర్పడినప్పుడు ఎదుర్కొనే విధానాలపై జిల్లా విపత్తుల మేనేజిమెంట్ యాక్ట్ 2005, తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రణాళిక ప్రకారం జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖలు సమగ్ర సమాచారం ఈనెల చివరిలోపు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి,స్టేట్ డిజాస్టర్ మేనేజిమెంట్ కోఆర్డినేటరు గౌతమ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు అన్ని పరీక్ష కేంద్రాలలో సజావు...

మండల విద్యాధికారిజంగిటి కృష్ణ



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 18 :** సోమవారం నాడు ప్రారంభమైన పదవ తరగతి తెలుగు పరీక్ష అన్ని పరీక్ష కేంద్రాలలో సజావుగా జరిగాయని మండల విద్యాధికారి జంగిటి కృష్ణతెలిపారు.ఆలేరు మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో తెలుగు పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు పరీక్ష కేంద్రాల వారు 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు లో 240 మంది విద్యార్థులకు 240 మంది విద్యార్థులు హాజరైనారు.2. జే.ఎం.జే హై స్కూల్ ఆలేరు లో 239 మంది విద్యార్థులకు 239 మంది విద్యార్థులు హాజరైనారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం అలేరులో 192 మంది విద్యార్థులకు 189 మంది విద్యార్థులు హాజరైనారు, ముగ్గురు(3) విద్యార్థులు గైర్హాజరైనారు అని లిమండల విద్యాధికారి జంగిటి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# దుపెల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక మాజీ సర్పంచ్ గాధగోని శోభ రాణి ఆధ్వర్యంలో నిర్వహించినారు.
అధ్యక్షులుగా
బొమ్మగాని మారయ్య కార్యదర్శిగా కన్నెబోయిన శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.
మా ఎన్నికకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తామని మాట్లాడినారు.

# మెడికల్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. -ఎస్ఎఫ్ఐ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,**స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు, కళాశాల నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంఘీభావంగా హాజరయ్యారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కళాశాలలో మెస్ బిల్లుల్లో అవినీతి జరిగిందనీ, కళాశాల ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయనీ, కళాశాలలో విద్యార్థినీల పట్ల ప్రిన్సిపాల్ అసభ్యంగా మాట్లాడుతున్నారనీ, కళాశాలలో, అక్రమంగా రాష్ట్రంలో ఏ మెడికల్ కళాశాలలో లేని విధంగా బస్ ఫీజులు వసూలు చేస్తున్నారనీ, మెడికల్ కళాశాల విద్యార్థులను అంతర్ కళాశాలల గేమ్స్ కు అనుమతించడం లేదనీ, ఫ్రెషర్, ఫేర్ వెల్ వేడుకలకు అనుమతించడం లేదనీ, కళాశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులపై పెత్తనం చలాయిస్తున్నారనీ వారి సమస్యలు కలెక్టర్ తక్షణమే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దళితులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి.....

- అల్లాడి పాల్ రాజ్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,**
స్థానిక ఎంపీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం పుట్టరవి అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ .... భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న రాజకీయంగా దళితుల తలరాతలు మారటం లేదని, అగ్ర కులపరిపాలన సాగుతుందని, ఎక్కువ మెజార్టీ ఉన్న దళితులకి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్న చూపు చూస్తున్నారని, దళితుల ఓట్లతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకొని దళితులను చిన్నచూపు చూడడం దారుణమని అన్నారు. దళితులు ఓట్లు వేయడానికి తప్ప రాజకీయానికి పనికి రారా అని ప్రశ్నించారు. దళితుల పార్టీ అని చెప్పుకునే పార్టీలో కూడా దళితులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసం చేయడం బాధాకరమని, గత ప్రభుత్వ మాదిరిగానే ఆధిపత్య కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగడం బాధాకరమని, తెలంగాణలో జనాభా లేని కులాలకు ఎక్కువ నామినేట్ పోస్టులు ఇచ్చి అధిక జనాభా ఉన్న దళితులకు ఒక నామినేట్ పోస్ట్ ఇచ్చి అవమానించడం సరైన పద్ధతి కాదని, ప్రభుత్వం దళితుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని,జనాభాకు అనుగుణంగా నామినేట్ పోస్టులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, మురికి శీను ,కుసినిమంజువాని, జయమ్మ, సుహాసిని, రాణి , సువర్ణ,రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు

# మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా రమాదేవి

- మంథని పురపాలక సంఘం ఎన్నికలు నిర్వహించిన ఆర్డీవో హనుమా నాయక్




**సి.కె.న్యూస్ (మంథని ఇంచార్జ్ జ్యోతికుమార్ కన్నూరి) మార్చి 18:**మంథని పట్టణంలోని పురపాలక సంఘం లో గత నెల 16న చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పైన పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి కౌన్సిలర్లకు మార్చి 18న ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు మంథని ఆర్డీఓ హనుమా నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు కొత్త చైర్ పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ చైర్మన్ గా రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య ఎన్నికయ్యారు. తదనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ల తో మంథని ఆర్డీఓ హనుమా నాయక్ ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి కరపత్రం ఆవిష్కరణ-AIYF



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
అఖిల భారత యువజన సమాఖ్య %ూ౯ఖీ% ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93 వ వర్ధంతి సందర్భం మండలంలోని దుప్పల్లి గ్రామంలో, %ూ౯ఖీ% స్తూపం వద్ద ప్రచార కరపత్రం ఆవిష్కరించారు.
ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ మాట్లాడుతూభగత్ సింగ్,రాజ్ గురు, సుకుదేవ్ ల వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల -%ూ౯ఖీ%, అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 23 వ తేదీ నుండి ప్రారంభం వలిగొండ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ . ఆరూరు గ్రామంలో నిర్వహించడం జరుగుతున్నది యువతను ప్రోత్సహించేందుకు వారిలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఏఐవైఎఫ్ వలిగొండ మండలంలోని మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేస్తున్నదని క్రీడాకారులను ఆహ్వానిస్తున్నాము అని అన్నారు. భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాధ్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. 75సంవత్సరాలు గడిచినా ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక వసతులు ఎందుకు కేటాయించలేకపోతున్నారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధి అంటే మతాల మధ్య చిచ్చుపెట్టడమేనా అని వారు మోడీని ప్రశ్నించారు. దేశ ప్రధాని ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ వనరులను యథేచ్ఛగా కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేశారని ఆరోపించారు. అందుకే మోసాల మోడీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.డి నయీమ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు ఎర్ర కిరణ్, సుద్దాల సాయికుమార్, ఏఐవైఎఫ్ మండల సమితి సభ్యులు మేడి దేవేందర్, మెట్టు లక్ష్మీనారాయణ, మామిడికాయల నరేష్, బాలగోని రాజు,మారోజు నరసిమాచారి, అంతటి రాము, రాపోల్ పవన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి నరిగే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# చామల కిరణ్ కుమార్ రెడ్డి కి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి టికెట్ ఇవ్వాలి.

- వేములకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 18.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ శాఖ ఆధ్వర్యంలో
వేములకొండ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసినారు వేములకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.
రానున్న ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ప్రకటించాలని కోరుతూ పులిపలుపుల లెనిన్ గౌడ్, షేక్ ఇబ్రహీం వేములకొండ శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామిలి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో వేములకొండ గ్రామశాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం మండల కో ఆప్షన్ నెంబర్,షేక్ రసూల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపలుపుల రాములు, పులిపలుపుల శివ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు సమ్మయ్య, సుంకిశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తైబజారు వేలం పాట చేగుంటలో



**సి కే న్యూస్ చేగుంట** :మెదక్ జిల్లా చేగుంట గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం తై బజార్ వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ ఈవో నాగభూషణం తెలిపారు 2024-25, సంవత్సరానికి గాను 12 నెలలపాటు గ్రామపంచాయతీ పరిధిలో వ్యాపార స్థల నుండి తైబజార్ వసూలు చేయడం కోసం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఇట్టి వేలంపాట ఉదయం 10 గంటలకు నిర్వహించే వేలం పాటలో 50 వేల రూపాయల ధరవాతు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు

# సరిహద్దులు దాటిన డా" జమాల్ ఖాన్ సహాయం




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,**ముస్లింల పవిత్ర రంజాన్ నెల సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా రోజా ఉపవాసాలను చేయాల్సి ఉండగా పేదలు మధ్యతరగతి చెందిన ముస్లిం కుటుంబాలు శ్రామికుల ఉపవాసాలు నిర్వహించేందుకు నిత్యావసరాలు అవసరం అవుతున్న నేపథ్యంలో వారి ఉపవాసాలు కొనసాగించేందుకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 10 కేజీలు బియ్యం, కేజీ పంచదార, మంచి నూనె లీటర్, కేజీ కందిపప్పు,ఉప్పు, కారం తదితర నిత్యవసరాలను చత్తీస్ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కుంట ప్రధాన మసీదులో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ నెల ఉపవాస రోజా లను అల్లా తాళ అందరిపై విధిగా చేశారని పేదలు బడుగు బలహీన వర్గాలల్లో ఆకలి దప్పులు ఎలా ఉంటాయో ధనికులకు బోధపడేలా చేసేందుకు మరియు దైవం అనుగ్రహం కలిగేలా మనిషిలో ప్రేమ, భక్తి భావం, పరోపకారం దాన గుణంతో పాటుగా మనసులో మాలిన్యాలను తొలగించేందుకు రోజా ఉపవాసాలు ఎంతగానో తోడ్పడతాయని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకున్న సంపదలో నుండి ఎంతో కొంత ఇతరులకు దానం చేయడం ద్వారా తాను సంపాదించిన సంపద స్వచ్ఛంగా కలుషితం లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ సయ్యద్ సుబహాని, గ్రామ పెద్దలు ఇమామ్, సాబీర్ భాష, అబ్రార్ ఖాన్, సిబ్బంది అజీజ్, సమీర్, ఎస్.కె షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రత్యేక పూజలు



సి కే న్యూస్ రాజపేట,(మహామ్మద్ జహంగీర్) మార్చి 18: రాజాపేట మండలం రేణిగుంట రెవెన్యూ పరిధిలో సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయాన్ని, శ్రీ స్వామివారిని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలోపాల్గొని ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందజేయగా, ఆలయ ట్రస్ట్ మహిళా కుటుంబ సభ్యులు గొంగిడి సునీతను శ్రీ స్వామివారి విగ్రహ నమూనా తో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 44 లో ఘోర రోడ్డు ప్రమాదం

- చటాన్ పల్లి గ్రామ శివారులోని ఆంజనేయస్వామి విగ్రహం ఎదురుగా
- సంఘటన స్థలంలోనే ఇద్దరు మృతి
- నలుగురుకి సీరియస్ హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం: మార్చి 18( సి.కె న్యూస్ )



షాద్ నగర్ మున్సిపాలిటీ చటాన్ పల్లి గ్రామ శివారులోని నేషనల్ హైవే 44 ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కర్ణాటక కు సంబంధించిన %ఖూ55వీ%4205 అనే ఓమ్ని వెహికల్ లో ఆరుగురు వ్యక్తులు ప్రయాణం చేస్తూ కర్ణాటక నుండి హైదరాబాదు వెళ్లే క్రమంలో చటాన్ పల్లి గ్రామ శివారు విగ్రహాంగని వెహికల్ అదుపుతకు చెట్టుకు ఢీకొన్న సంఘటనలో దానిలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. నలుగురికి సీరియస్ గా ఉందని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వాళ్ల వివరాలు తెలియవలసి ఉంది.

# గేట్ 2024 ప్రవేశ పరీక్షలో ఏపూరి. అఖిల రోహిత అత్యుత్తమ ప్రతిభ

సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.



మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అఖిలభారత స్థాయిలో నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్–2024)ప్రవేశ పరీక్షలో తమ కళాశాల విద్యార్థినీ ఏపూరి.అఖిల రోహిత డేటా సైన్స్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగం నందు అత్యుత్తమ ప్రతిభ కనబరచి అల్ ఇండియా లెవల్ లో 4860 ర్యాంక్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి తెలియపరుస్తూ గేట్–2024 స్కోర్ 395 రావడం చాలా అరుదైన విషయం ఆమె తెలిపారు ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు విద్యార్థినీ కృషి అభినందనీయమని చెప్పారు., కళాశాల చీఫ్ కౌన్సిలర్ కె.వి జవహర్ ,అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, మంచి ర్యాంక్ సాధించిన విద్యార్థినీకి తోటి విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు....

# ఇండిపెండెంట్ మహబూబాబాద్ ఎంపీగా పోటీ చేయనున్న సోయం కన్నా రాజు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18, ఇండిపెండెంట్ మహబూబాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్న ఆదివాసి నిరు పేద కుటుంబం నుండి వచ్చి అంచలంచలుగా ఎదుగుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి వరకు చేరుకొని గత పది సంవత్సరాలుగా తన చేస్తున్న ఉద్యోగాన్ని కూడా వదిలి ఆదివాసి హక్కులు చట్టాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో కుటుంబ సభ్యులను వదిలేసి నిరంతరం ప్రజా సేవలో అనేక రకాల సేవా కార్యక్రమాలు మరియు ఉద్యమాలు చేస్తూ సమాజానికి చేదోడువాదోడుగా ప్రజలకు ఆపద వస్తే సమస్య పరిష్కారానికి క్షణాల్లో నేనున్నానంటూ ముందుకు వచ్చే యువ నాయకుడు మన

**ఎంపీ ఇండిపండెంట్ అభ్యర్థి సోయం కన్నా రాజు**

ఆదివాసి నిరుపేద కుటుంబంలో జన్మించిన సోయం కన్నా రాజు ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు, ఎన్నో సామాజిక కార్యక్రమంలో ప్రజా సేవలో పాల్గొన్న నన్ను ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు, సోయం కన్నా రాజు పూర్తి బయోడేటా తను చేసిన ప్రజా సేవలు కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి, అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారి కుటుంబ వివరాలు ఇలా ఉన్నాయి, సోయం కన్నా రాజు తండ్రి సత్యం తల్లి వీరమ్మ, వీరికి ముగ్గురు పిల్లలు అక్క పద్మ ,తమ్ముడు శంకర్ గలరు, ఇతని ఊరు గంగదేవి గుప్ప గ్రామం పాల్వంచ మండలం కి సంబంధించిన నిరుపేద ఆది వాసి కుటుంబంలో జన్మించిన కన్నా రాజు చిన్నతనంలోనే సేవా భారతి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా బూర్గంపాడు హాస్టల్లో జాయిన్ ఒకటి నుంచి 2 వ తరగతి వరకు గంగాదేవి గుప్ప స్వగ్రామంలో చదివి మూడవ నుండి 5 వ తరగతి వరకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుకోవడం జరిగినది, ఆరో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ బూర్గంపహాడ్ లో పూర్తి చేశారు,8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ హై స్కూల్ లో బూర్గం పాడు లో పూర్తి చేశారు, చదువు మీద ఉన్న శ్రద్ధ తో సేవా భరతి స్వచ్ఛంద సేవ సంస్థ సహకారంతో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడం కోసం కృష్ణాజిల్లా నూజివీడు దగ్గరలో ఉన్నటువంటి విస్సన్నపేటలో ఎంపీసీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు, ఉన్నతమైన చదువులు చదవాలని భావించి దాతల యొక్క సహాయ సహకారాల ద్వారా సంస్థ యొక్క అండ దండలతో ఎంసెట్ ద్వారా ఇంజనీరింగ్ కోర్స్ చేయడానికి విజయవాడలో ఉన్నటువంటి కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో నాలుగు సంవత్సరాల పాటు ఇంజనీరింగ్ పూర్తి చేసి తరువాత చెన్నైలోని సాఫ్ట్వేర్ కంపెనీలో ఆరు నెలల పాటు పనిచేసే కొన్ని అనివార్య కారణాల వలన అక్కడ నుండి తిరిగి కాకినాడ జవహర్లాల్ నె హ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఎంటెక్ చేయడానికి అడ్మిషన్ రావడంతో ఎంటెక్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంప్యూ టర్ సైన్స్ డిపార్ట్మెంట్లో రెండు సంవత్సరాల పాటు పోస్ట్ గ్రా డ్యుయేషన్ పూర్తి చేశారు,అదే యూనివర్సిటీలో ఎంటెక్ పూర్త యిన తర్వాత కొంతకాలం లెక్చరర్ గా పనిచేయడం జరిగినది, యూనివర్సిటీ యొక్క డైరెక్టర్లు ప్రొఫెసర్లు మరియు సేవా భారతి యొక్క సహాయ సహకారాల ద్వారా ఒకవైపు చదు వుకుంటూనే మరోవైపు తను వచ్చినటువంటి పరిస్థితులు మరియ ఇతర విద్యార్థులకు కలగకూడదని వారి యొక్క బాగు కోసం వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి వివిధ రకాల సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి నిరంతరం ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటూ తన విద్యను తన వృత్తిని కొనసాగిస్తూ తిరిగి విజయ వాడ కేంద్రంగా వివిధ ఇంజనీ రింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం చిన్ననాటి నుంచే సేవా భారతి సంస్థ ద్వారా క్రమశిక్షణ వ్యక్తిత్వ వికాసం సామాజిక స్పృహ వంటి అంశాలలో శిక్షణ పొందినటువంటి కారణంగా నిరంత రం ప్రజాక్షేత్రంలో సేవా రంగాల లో పనిచేస్తూ అనేక రకాల కార్యక్రమాల లో సంస్థకు చేదో డు వాదోడుగా ఉంటూ తన యొక్క జీవితాన్ని కొనసాగిస్తూ ఉన్నారు,తన యొక్క ఉన్నతకి సహకరించిన సంస్థకు సమాజా నికి రుణం తీర్చుకునే విధంగా గత పది సంవత్సరాలుగా జాతి కోసం జాతి అస్తిత్వం కోసం జా తి ప్రయోజనాల కోసం అనేని నాదంతో పేద బడుగు బలహీ న వర్గాల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ వారి యొక్క అభివృద్ధికి వివిధ మార్గాలలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అనేక రకాల పోరాటాల ద్వారా నిరంతరం జాతిని చైతన్య పరు స్తూ సమాజానికి అతిపిన్న వ యసులోనే మార్గ నిర్దేశకులుగా ఉన్నారు, పోడు భూముల కోసం తెలంగాణ రాష్ట్రంలో వివిధ సంఘాల సమన్వయంతో బలమైన పోరాటాలు చేసి న్యా యబద్ధంగా ఆదివాసులకు చెందాల్సినటువంటి భూములపై కూడా అనేక రకాల న్యా య సలహాల ద్వారా ప్రజలకు మేలుకొలిపే విధంగా ఎన్నో పోరాటాలు చేశారు, గ్రామ గ్రామాన పేసా గ్రామసభల ద్వారా చట్టాలను సరళమైన భాషలో ప్రజలకు చేరవేసే విధం గా ఆదివాసీల సమన్వయం తో అనేక రకాల కార్యక్రమాలు ని ర్వహించారు , కరోనా సమయంలో అనేక రకాల సేవా కార్యక్రమాలతో పాటు ప్రత్యక్షం గాను భద్రాద్రి కేంద్రంగా అనేక రకాల కార్యక్రమాలు వివిధ స్వ చ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించడం జరిగినది జాతి అస్తిత్వా పోరాటాలలో భాగం గా సాంస్కృతి సాంప్రదాయా లను రక్షించడం కోసం ఇల వేల్పులను రక్షించడం కోసం సమ్మక్క సారలమ్మ దీక్షల ద్వారా నిరంతరం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం అనేక రకాల కార్యక్రమాలు జాతీయస్థాయి లో నిర్వహించడం లో ముఖ్య భూమిక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చత్తీస్గఢ్ ఒరిస్సా మధ్యప్రదేశ్ ఝార?ండ్ రాష్ట్రాలలో ఆదివాసుల యొక్క ఐక్యత మరియు సంస్కృతి సాంప్రదాయాల కోసం అంతరాష్ట్ర సుమారు 22 రాష్ట్రాల ప్రతినిధులతో భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ సమన్వయ మంత్స్ భారత్ కార్యక్రమం నిర్వహణలో ముఖ్య భూమిక పోషించారు,సుమారు వివిధ జిల్లాలలోని కొమరం భీం పోరాట యోధుడు యొక్క విగ్ర హాలు నెలకొల్పడంలో ప్రధాన భూమిక పోషించడం జరిగినది. 75 సంవత్సరాల స్వతంత్ర భా రత అవనిలో మొట్ట మొదట సారిగా భద్రాద్రి కేంద్రంగా మహి ళల యొక్క సాధికారిక కోసం రాణి దుర్గావతి విగ్రహాన్ని ఆవి ష్కరణ చేయడంలో ప్రధాన భూమిక పోషించారు. గోదావరి వరద బాధితుల సహాయార్థం విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలలో ఉన్నటువంటి వివిధ రకాల సాఫ్ట్వేర్ కంపె నీల ప్రతినిధులతో మిత్రులతో మాట్లాడి అదే విధంగా తోటి ఇంజనీర్ల తోటి మాట్లాడి ఆదివాసీ సంఘాల సమన్వయంతో ఆధార్ సొసైటీ మరియు ఆదివాసి ఉద్యోగస్తుల సంక్షేమ మరియు సంస్కృతిక సంఘం తులం దెబ్బ ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆదివాసి కొండ రెడ్ల సేవా సంఘం ఆదివాసి ఉపాధ్యాయ సంఘం ఆదివాసీ నిరుద్యోగజాక్ ఆదివాసి మహిళా చైతన్య శక్తి ఆదివాసి స్టూడెంట్స్ ఫోరమ్ సంఘాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ రకాల సేవా కార్య క్రమాలు గోదావరి వరద ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతాలలో స్వచ్ఛందంగా నిర్వ హించడం జరిగినది. ఈ సేవా కార్యక్రమాలలో సుమారు కొమరం భీమ్ యూత్ ఫర్ కమ్యూనిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి 200 మంది వాలంటీర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గత పది సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ చత్తీస్గఢ్ ఒరిస్సా జార?ండ్ గుజరాత్ లాంటి ఆదివాసీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో కూడా ఆది వాసీ ప్రతినిధులతో కలిసి అనే క రకాల కార్యక్రమాలలో చేదో డు వాదోడుగా ఉంటూ ఆదివాసి సమన్వయం కోసం జాతీయ ఆదివాసి సంఘాల సమన్వయ కర్తగా అనేక రకాల బాధ్యతలు నిర్వహిస్తూ చిన్న వయసులోనే అందరి ఆదరాభిమానాలు పొం దుతూ సమాజం కోసం తన దైన శైలిలో ముందుకు దూసు కుపోతున్నటువంటి యువ నాయకుడు సోయం కన్నా రాజు,తినడానికి తిండి లేని ఉండడానికి ఇల్లు లేనటువంటి కుటుంబ పరిస్థితుల్లో ఉన్నటు వంటి నాకు ఆనాడు సేవా భార తి ద్వారా చదువుకోవడానికి అవకాశం వచ్చిందని అవకాశా న్ని సద్వినియోగం చేసుకొని అంచె లంచలుగా ముందుకు వెళుతూ దేశం మొత్తంలో అనేక రకాల కార్యక్రమాలు చేస్తూ ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు సామాజిక కార్యక్రమాల లో ముందుండి పేద బడుగు వర్గాల కోసం హై స్కూల్ స్థాయి నుంచి కార్య క్రమాల నిర్వహణలో చురు కుగా ముందు ఉన్నారు,

భద్రాచలం కేంద్రంగా అనేక రకాల కార్యక్రమాల నిర్వహణ లో భద్రాద్రి ఆదివాసి సమితి జాతీయ ఆదివాసి తలపతుల సంఘం ఆదివాసీ న్యాయ వాదుల సంఘం ఆదివాసి సంక్షేమ పరిషత్ గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సంఘాల నాయకుల యొక్క సమన్వయంతో కూడా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం కలిగించడానికి అనేక రకాల సంఘాలు పోరాటం చేస్తూ ఉంటే వారితోపాటు కలిసి అనేక రకాల కార్యక్రమాలలో చేదోడు వాదోడుగా ఉండటం జరిగినది అని నవ యువ ఉద్యమ నాయకుడు సో యం గంగులు పోరాట యోధు డు యొక్క వారసుడు కొమరం భీమ్ బిర్సా ముండాల యొక్క పూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి హక్కుల ద్వారా చైతన్య వంత మైనటువంటి నేను నా సమా జం కోసం అంతఃకరణ శుద్ధితో సేవ చేస్తాను అని అన్నారు, రా బోవు ఈ పార్లమెంట్ ఎన్నికల లో మహబూబాబాద్ పార్లమెం ట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పో టీ చేసి ఆదివాసి సమాజానికి మరియు పేద బడుగు బల హీన వర్గాలకు భారత రాజ్యాం గం కల్పించినటువంటి హక్కు లను సక్రమంగా అమలయ్యే విధంగా ప్రజలకు కావలసినటు వంటి మౌలిక అవసరాలైన టువంటి విద్యా వైద్యం ఉపాధి లాంటి విషయాలలో తప్పనిస రిగా రాజీలేని పోరాటం చేస్తాన ని అతి నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి చేరి సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పని చేసి సమాజం కోసం పది సంవ త్సరాలుగా అంతఃకరణ శుద్ధి తో నిస్వార్థంగా పనిచేస్తున్న నాకు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

# సొంత గూటికి మొగిలిగిద్ద ఎంపిటిసి శ్రీశైలం

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**



సి కె న్యూస్ :ఫరూక్నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామం ఎంపీటీసీ మంగలి శ్రీశైలం తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుకున్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో మొగలిగిద్ద గ్రామానికి చెందిన ఎంపీటీసీ 2 శ్రీశైలం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ కండువా కప్పి తిరిగి పార్టీలోకి వారు ఆహ్వానించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తిరిగి సొంత గుడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ తన సొంత పార్టీకి రావడంతో సంతోషంగా ఉందని శ్రీశైలం మీడియా తెలిపారు..

# బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్:లివంగాల వెంకన్న గౌడ్



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నూతి శ్రీకాంత్ గౌడ్ నీ హైదరాబాద్ లోని తన నివాసంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న గౌడ్, ఓబిసి యాదాద్రి భువనగిరి జిల్లా కో ఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్, లు సోమవారం ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో బొడిగే అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ






రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సి కె న్యూస్ : ది ఇంటర్నేషనల్ చుంగ్,కుంగ్ ఫు,కరాటే,నింజా ఈగల్ కుంగ్ ఫు అండ్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందిగామలో నిర్వహించిన కుంగ్ ఫు పోటీలలో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ప్రథమ స్థానం కే హర్షిత్, ఎస్ శశ్విత్, జె సాత్విక్, ఎస్ తనుశ్రీ, ఇ శ్రీనిద్, ద్వితీయ స్థానంలో ఏ యశ్వంత్, తేజస్ కుమార్, తృతీయ స్థానంలో సి శ్రీశాంత్, జ్ఞానేశ్వర్, శివం విద్యార్థులు పోటీలలో పాల్గొని బహుమతులు పొందినారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, అహ్మద్ మాస్టర్ మరియు ఇతర మాస్టర్ లు పాల్గొన్నారు.

## ఎర్రజెండాను జీవితాంతం భుజాలపై మోశారు

- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతునేని సుదర్శన్
- సత్తుపల్లిలో సిపిఐఎం సీనియర్ నాయకులు పుల్లారావు సంస్మరణ సభ




**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**ఎర్రజెండా సిద్ధాంతాన్ని నమ్మారు జండా పట్టారు జీవితాంతం ఆ జెండాను భుజాన వేసుకొని మోశారు. అన్నారు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సోమవారం సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగిన మోరంపూడి పుల్లారావు స్మరణ సభలో పోతినేని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోరంపూడి పుల్లారావు నికార్సైన కమ్యూనిస్టు యోధుడని. కార్మిక కర్షిక పేద వర్గాలకు అండగా నిలిచి అనేక ఉద్యమాలను నిర్వహించిన విప్ల ఉద్యమ నాయకుడని పుల్లారావును కొనియాడారు. నీతి నిజాయితీకి మారుపేరుగా ఆయన వ్యవహార శైలి ఉండేది అన్నారు. పుల్లారావు లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పార్టీ నిర్మాణం ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్య భూమిక పోషించేవాడని అది ఆయనకు మన ఇచ్చే గౌరవం ఘన నివాళి అవుతుందని పోతినేని అన్నారు. ఈ సంస్మరణ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు కొక్కెర పాటి పుల్లయ్య, మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్రావు, కోలికపోగు సర్వేశ్వరరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, శీలం సత్యనారాయణ రెడ్డి, జగన్మోహన్రావు, చిరంజీవి, పలువురు సిపిఐ(ఎం)నాయకులు తదితరులు పాల్గొన్నారు...

**పుల్లారావుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమై నివాళి**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద పుల్లారావు సంస్మరణ సభలో హాజరై ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరిచారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి కాంగ్రెస్ నాయకులు ఏం డి కమల్ బాషా గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు...

## గ్రాండ్ ఫర్నిచర్ ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి పట్టణ శివారులోని గ్రాండ్ ఫర్నిచర్ అవుట్ లెట్ ను సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సందర్శించగా గ్రాండ్ ఫర్నిచర్ అధినేత గ్రాండ్ మౌలాలి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు ఘనంగా స్వాగతం పలికారు. గ్రాండ్ లో గృహ సముదాయానికి, ఆఫీసుకు కావలసిన వివిధ రకాల ఫర్నిచర్ ను స్వయంగా పరిశీలించి ఆమె అభిరుచికి తగినట్టుగా ఫర్నిచర్ ను కొనుగోలు చేశారు. అనంతరం ఆమె పరుపుల తయారు కంపెనీని పరిశీలించి పరుపులు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహపకరణలో ఇంటికి కావాల్సిన అన్ని రకాల మోడల్ వస్తువులు ఫర్నిచర్ ఖమ్మం, విజయవాడ, హైదరాబాద్, రాజమండ్రి ,వంటి నగరాలకు దీటుగా మన సత్తుపల్లి లో లభించటం చాలా సంతోషదాయకమని సత్తుపల్లి పరిసర ప్రాంత ప్రజలు గ్రాండ్ ఫర్నిచర్ అవుట్ లెట్ ను సందర్శించి ఇంటికి కావలసిన గృహపకరణలు కొనుగోలు చేయాలని ఆమె కోరారు. సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో సూక్ష్మ తరహా పరిశ్రమలు నెలకొల్పి ఈ ప్రాంతంలో నివసిస్తున్న వందలాదిమంది కి జీవన ఉపాధిని కల్పిస్తున్న గ్రాండ్ ఫర్నిచర్ అధినేత గ్రాండ్ మౌలాలి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట, వంగరి రాజేష్, ఫర్నిచర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ( టీఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సీ) చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు అభిమానుల్లో ఆనందోత్సవాలు.



**సి.కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** ఆదివారం సత్తుపల్లి పట్టణంలో సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ నందు మువ్వా అభిమానులు బాణాసంచాకాల్చి కేక్ కట్ చేసి అభిమానులందరికీ మిఠాయి పంపిణీ చేశారు

బేతుపల్లి గ్రామంలో దొడ్డ అమ్ములు కిషోర్ గారి ఆధ్వర్యంలో మువ్వా అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి కేకు కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా" ప్రియాంక అలా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,**

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి హై స్కూల్ మరియు సెయింట్ మేరీస్ హై స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు.

పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లో ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు.

ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,** పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ స్కూల్ మరియు సింగరేణి హై స్కూల్ నందు బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షలు ముగిసే వరకు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను, ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ ను తప్ప ఇతరులను లోనికి అనుమతించరాదని తెలియజేసారు.

## నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ఉచిత శిక్షణ కై దరఖాస్తుల గడువు పొడగింపు.

**డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 18,**

మణుగూరు ప్రాంతానికి చెందిన సింగరేణి కుటుంబాల మాజీ సింగరేణి ఉద్యోగులు మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల పై ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ %డ% ఎంటర్ ప్రిన్యూర్షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రిన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోటాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు కొరటం జరిగింది. కాస్మోటాలజీ కోర్సుకు ఎలాంటి విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, పదవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. ఒకొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, మణుగూరు ఏరియా కు చెందిన 18 నుండి 42 ఏళ్ల వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్ లైన్ ఎస్ సి సి ఎల్ వెబ్ సైట్ సైట్ %ఇఇఇ.ంఎఎశ్రీఎఱఅవం.ఇశీఎ/ఖుజూజూతీవత్‌అఎవంప్తఱ జూ% ద్వారా 30.03.2024 మరియు ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్ మణుగూరు ఏరియా ఎంవిటిసి కార్యలయం నందు సమర్పించాలని తెలియజేశారు. స్కిల్ డెవలప్ మెంట్ ఉచిత శిక్షణకై దరఖాస్తుల గడువు 15.03.2024 నుండి 30.03.2024 వరకు పొడిగించడం జరిగింది. కావున ఆసక్తిగల సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యఒగ యువతి యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



గమనిక: ట్రైనింగ్ శిక్షణ కాలంలో ఎలాంటి జీత భత్యాలు చెల్లించబడవు/ ఎటువంటి గాయం / ప్రమాదము జరిగినను సింగరేణి ద్వారా నష్ట పరిహారం కోరడం జరుగదని అలాగే శిక్షణ తరువాత సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు క్లెయిమ్ చేయమని బాండ్ ను సిద్ధపర్చి, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలో మరియు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తుతో పాటు జత చేసి పంపాలి.

ఇట్టి అవకాశాన్ని మణుగూరు ఏరియా పరిసర ప్రాంతాల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని డిజిఎం(పర్సనల్) , అధికార ప్రతినిధి ఎస్ రమేష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రతి ఒక్కరు సహకరించాలి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



**సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 18**:మెదక్ జిల్లా కలెక్టరేట్ లొ మీడియా కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రిటర్నింగ్ అధికారి / జిల్లా కలెక్టర్ రావుల్ రాజు, జిల్లా ఎస్పీ బాలస్వామితో కలిసి జిల్లాలో ఎన్నికల నిర్వహణ పై ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని ఎన్నికల సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుండి తిరుపతి 25 తేదీ వరకు నామినేషన్ స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న స్క్రోటిని, 29 వరకు నామినేషన్ ఉపసంహరణ గారు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు,మెదక్ పార్లమెంట్ పరిదిలోని సిద్దిపేట్, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్చెరువు, దుబ్బాక, గజ్వేల్, అసెంబ్లీ సెగ్మెంట్స్ ఉన్నాయనిఅన్నారు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు, ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందని, అన్నారు, మతం కులం, ప్రాంతాలపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమన్నారు,, జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో ఎన్నికల నిర్వహణ ఉంటుందని అన్నారు, అక్రమ నగదు, లిక్కర్, సరఫరా జరగకుండా, కట్ట దిద్దామని చర్యలు తీసుకుంటామన్నారు,, ఈ సమావేశంలో అదన కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, పాత్రిక్రియలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ నర్సాయిగూడెం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాసు మాట్లాడుతూ.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రుల చేతులమీదుగా ఇందిరమ్మ ఇండ్ల స్కీమును ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ.

ఈ పథకం ద్వారా ఇల్లు లేని పేద మధ్యతరగతి వారికి మేలు జరుగుతుందని. ఇప్పటికే ఫ్రీ బస్సు. ఉచిత కరెంటు. 500 రూపాయలకే గ్యాస్. పది లక్షల ఆరోగ్య భీమా పథకాలతో.ప్రజలు సాద్వినియోగం చేసుకుంటున్నారని. రానున్న రోజుల్లో ప్రజలు సంతోషంగా ఉండే విధంగా మరిన్ని సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరినారు.

## శ్రీ కోదండ రామాలయం నూతన కమిటీ ఎన్నిక



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి పట్టణ పరిధిలోని పాత సెంటర్ శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో ట్రస్ట్ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గా కొత్తూరు సత్యనారాయణ ను, ఉపాధ్యక్షులుగా మొర్రిశెట్టి సాంబశివరావు గుప్తా ను , కార్యదర్శి అనుమాలు సురేష్ కుమార్ ను, గౌరవ అధ్యక్షులు గా చలసాని సాంబశివరావు ను, గౌరవ సలహాదారులుగా కొత్తూరు ప్రభాకర్ రావు గుడిమెట్ల గాంధీని, కోరుకొండ వెంకటేశ్వరరావు,తోపాటు మరో 15 మంది కమిటీ సభ్యులనునియమించినట్లు. వీరు 2024 నుంచి 2027 వరకు కొనసాగుతున్నట్లు పత్రికా ప్రకటనలు తెలిపారు..

## ప్రతి కార్యకర్త కష్ట పడాలి :తాటిపర్తి



యర్రగొండపాలెం సీ కె న్యూస్ ప్రతినిధి,నియోజకవర్గంలోని పెద్దదోర్నాల మండలంలో వైయస్సాఆర్ సిపి పట్టు సాధించి అధిక మెజారిటి దిశగా అందరు కలిసికట్టుగా శ్రమిద్దామని , యర్రగొండపాలెం వైసిపి అభ్యర్ధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.సోమవారం పెద్దదోర్నాల పట్టణంలో మండల నాయకుల ,కార్యకర్తలతొ కలిసి వైయస్సాఆర్ సిపి పార్టి కార్యలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తాటిపర్తిచంద్రశేఖర్ మాట్లాడుతు పెద్దదోర్నాల మండలంలో వైయస్సార్ సిపికి మంచి నాయకత్వ బలం ఉందని,ఆ నాయకులకు నమ్మకమైన బలగం ఉందని ఆ పట్టును నిలపెట్టుకుని జగనన్నను మళ్ళి ముఖ్యమంత్రిని చేసుకోవాలనే కసితొ అందరం కలిసికట్టుగా శ్రమిద్దామన్నారు.నేడు ప్రారంభించుకున్న పార్టి కార్యలయం వేధికగా చిన్న చిన్న పొరపచ్చలను పక్కనపెట్టి దోర్నాల మండలంలో జగనన్న జెండా సత్తా చూపుదామన్నారు.వైసిపిని ఓడించేందుకు మూడుముక్కపార్టిలు కుట్రపన్నుతున్నాయని,తెలుగుదేశం పార్టి వాళ్ళను మళ్ళి పార్టి కండవలు కప్పి తెలుగుదేశంలో చేరారంటు ప్రజలను బ్రమ కలిగిస్తున్నారని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను పక్కనపెట్టి యర్రగొండపాలెం నియోజకవర్గం వైసిపి గడ్డ అని రుజువు చేద్దామని,గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అందరం కలిసి చర్చించుకుందామన్నారు.తాటిపర్తిచంద్రశేఖర్ అనే నేను ఎటువంటి వివక్షకు తావివ్వనని,ఒకరు ఎక్కువ మరోకరు తక్కువ అనే బేధంగా చూడనని,నేను మీలాగా జెండా మోసిన కార్యకర్తననితెలిపారు.రాష్ట్రంలో యర్రగొండపాలెం వైసిపి కంచుకోట అనే మాటను నిజం చేసేందుకు శ్రమిద్దామని,మన జగనన్న ప్రభుత్వం చేసిన మంచి,మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పధకాలు మన గెలుపు దోహదపడతాయని అన్నారు.ఇటివల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న పశ్చిమ ప్రాంత ఆశజ్యోతి,వరప్రసాధాయని వెలిగోండప్రాజేక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయడం దోర్నాల ప్రజల,రైతన్నల అదృష్టమని అన్నారు. మన జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిఫెస్టోను అమలు చేసారని,ప్రజలుకూడా జగనన్న ఇచ్చిన మాట తప్పడన్న విషయాన్ని గుర్తించారన్నారు.దోర్నాల మండలంలో గతం కంటే మిన్నగా ఫ్యానుగుర్తును గెలిపించేందుకు సిద్దపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి,యంపిపి గుమ్మా పద్మజ,సర్పంచ్ చిత్తూరి హారిక,జడ్ పిటిసి లతాచంద్రకాంత్ ,మాజి జడ్ పిటిసి అమ్మిరెడ్డిరామిరెడ్డి,ఏపి మైనార్టి ప్రధానకార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్ ,ఉపసర్పంచ్ డి.రసూల్ ,నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వరిగడ్డివాములు అగ్నికి హాహుతి




హనుమంతునిపాడు సీ కె న్యూస్ ప్రతినిధి,హనుమంతునిపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 11 కెవి ఎల్ టి లైన్ కింద ఉన్న వరిగడ్డివాములు ఎల్ టి లైను తెగి కింద పడడంతో మంటలు చెలరేగాయి. వరిగడ్డి వాములు అగ్నికి ఆవుతయినాయి ఈ ప్రమాదంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ అంకయ్య 13 ట్రిప్పులు ఉలవ కట్ట అలసంద కట్టే మన్నేపల్లి నరసింహులు 9 ట్రిప్పులు అగ్నికి హావుతయినాయి ఈ ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చిన వెంటనే మంటలు ఆర్పడం జరిగింది ఈ ప్రమాదానికి సంబంధించి ఆస్తి నష్టం ఆరు లక్షలు వరకు ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

సీకే న్యూస్ :జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో చెరువులో చేపల వేట కు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన సోమవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై బి. శ్రవణ్ తెలిపిన వివరాల ప్రకారం..లక్ష్మక్కపల్లి గ్రామానికి వరికుప్పల ప్రవీణ్ (25) సోమవారం ఉదయం గ్రామంలోని సమీపంలో ఉన్న నల్ల కుంట చెరువులో చేపలు పట్టడానికి కుటుంబ సభ్యులైన వరుకుప్పల సమ్మయ్యా , వరికుప్పల చిరంజీవి లతో కలిసి వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ నీటిలో మునిగి చనిపోయాడని తల్లి వరికుప్పల సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని , పంచనామా కోసం జనగామ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు .ఈ సందర్భంగా వరికుప్పల ప్రవీణ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కోడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

● జిల్లా కలెక్టర్ AS దినేష్ కుమార్



మార్చి 18సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ) రాబోయే ఎన్నికల్లో అధికారులందరూ ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు కోడ్ నిబంధనలు పైన పూర్తి స్థాయి లో పనిచేస్తున్నారు సోమవారం , రాబోవు ఎన్నికలకు సంబందించిన జిల్లా రివ్వు మీటింగ్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ %ూూ% దినేష్ కుమార్ ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల సమక్షంలో జరిగింది, జిల్లా కలెక్టర్ %ూూ% దినేష్ కుమార్ మాట్లాడుతు త్వరలో జరగనున్న పార్లమెంట్ మరియు అసెంబ్లీ ఎన్నికలకు సంబందించిన ఎన్నికల కోడ్ ఈ నెల 16 వ తేదీ సాయంత్రం 3 గంటలనుండి అమలులోకి వచ్చిందని రాజకీయ పార్టీలు,నిలబడే అభ్యర్థులు ఎన్నికల కోడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు,జిల్లా అధికారులు కోడ్ వచ్చిన దగ్గర నుండి రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, హోర్డింగులు తొలిగిస్తున్నామని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడుగుతున్నామని తెలిపారు, సొంత ఇంటి పైన ఫ్లెక్సీలు పెట్టడానికి విలులేదని,నాయకులు వ్యక్తి గత విమర్శలు చెయ్యకూడదు, పార్టీలలో పనిచేసే ముఖ్య నాయకులకు ముఖ్య మైన కార్యకర్తలకు %×ణ% కార్డులు ఆ పార్టీ వారు వారికీ ఇవ్వాలి, మీటింగ్ లు, ర్యాలీలు, రోడ్ షో లు,సమావేశాలకు పోలీస్ అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి, ఎటువంటి గొడవలు,దాడులు, రెచ్చ గొట్టే పనులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టటం జరుగుతుంది. అభ్యర్థి కి 3 వెహికల్స్ కి అనుమతి ఇవ్వటం జరుగుతుంది. %మీూ% లకు గాన్ మ్యాన్ లు, ఎస్కార్ట్ వాహనాలు తొలిగించడం జరిగిందని,మంత్రులకు మాత్రమే గాన్ మాన్ ఉంటారని, కానీ వారికీ పోలింగ్ స్టేషన్ లోకి అనుమతి లేదని చెప్పారు, ప్రింట్ మీడియా, ఎలాట్రానిక్ మీడియా లలో వచ్చే ప్రచారానికి అభ్య

# టీడీపీ పై చేస్తున్న దృష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి-టిడిపి అధినేత



మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ.

18మార్చి సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )సోమవారం ఉండవల్లి నివాసంలో టిడిపి జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడును మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షారుఖ్ షిబ్లి కలిసారు టీడీపీ బీజేపీతో కలిసిన అనంతరం రాష్ట్రంలో వైసిపి టీడీపీ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని పూర్తిగా ఎలా త్రిప్పి కొట్టాలని అలాగే ముస్లింలలో వైసిపి సృష్టిస్తున్న అభద్రత భావం తదితర అంశాలు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. పూర్తిగా సావధానంగా ఆలకించిన నారా చంద్రబాబు నాయుడు నేను మాట్లాడిన వీడియోలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎడిటింగ్ ద్వారా మార్పు చేసి వైసిపి కుట్ర చేసిందని ఆ వీడియోలు తప్పు అని వివరించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ త్వరలో ముస్లిం డిక్లరేషన్ ఏర్పాటు చేసి ముస్లింలకు పూర్తి భరోసా కల్పిస్తామని, అలాగే బీజేపీతో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కలవటం జరిగింది కాబట్టి ముస్లిం సమాజం దూర దృష్టితో మమ్మల్ని అర్థం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బాసటగా ఉండాలి చెప్పారు, అలాగే గతంలో కూడా టీడీపీ బీజేపీతో కలిసిన ముస్లింల ఆర్థిక , సామాజిక, విద్య, రాజకీయ, అంశాల్లో పూర్తిగా టీడీపీ ముస్లిం సమాజానికి వెన్ను దన్నుగా ఉందని అన్నారు. మరియు మతపరమైన అంశాల్లో ఎక్కడ జోక్యం చేసుకోలేదు అన్న సంగతి ముస్లింలు గుర్తించాలి అని అన్నారు.

## గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత

మార్చి 18 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ) సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకే వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఆ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం వైరా కంటి ఆసుపత్రి ఆవరణలో తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నిరుపేదలు తోర్లపాటి దాసు, మంగమ్మ అనే వృద్ధులకు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థికసాయం అందించారు. వీటిని క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, రీజినల్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకరరావు చేతులమీదుగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ క్లబ్ స్థాపించి అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న క్లబ్ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో




గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యురు రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.



మార్చి 18 సీకే న్యూస్ ప్రతినిధి ఈరోజు రాత్రి ఒంగోలు నగరంలోని జనార్ధన్ గారి నివాసం నందు 3వ డివిజన్ (ప్రకాశం కాలిని ) చెందిన మైనారిటీ వైసీపీ నాయకులు షేక్ మీరావాలి, షేక్ మహబూబబాషా, షేక్ సుభాని, షేక్ కాలీషా, షేక్ బాజీ గార్లకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ గారి ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు 25 మందికీ జనార్ధన్ గారు కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, పఠాన్ మహమ్మద్ ఖాన్,షేక్ గౌష్ బాషా (బాబు), డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

## రాష్ట్రము అభివృద్ధి చెందాలంటేటీడీపీ తోనే సాధ్యం

టీడీపీరాష్ట్ర ఉపాధ్యక్షులు దామాచర్ల జనార్ధన్

18మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే టీడీపీ పార్టీ తోనే సాధ్యం అవుతుందని అన్నారు సోమవారం రాత్రి ఒంగోలు నగరంలోని జనార్ధన్ నివాసం నందు 3వ డివిజన్ (ప్రకాశం కాలని ) చెందిన మైనారిటీ వైసీపీ నాయకులు షేక్ మీరావాలి, షేక్ మహబూబబాషా, షేక్ సుభాని, షేక్ కాలీషా, షేక్ బాజీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు 25 మందికీ జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, పఠాన్ మహమ్మద్ ఖాన్,షేక్ గౌష్ బాషా (బాబు), డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.